ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
గురువారం 7 నవంబరు 2024

రాజన్న ఆలయంలో కార్తీక దీపోత్సవం
- దీపాలు వెలిగించిన మహిళలు
- ఆకట్టుకున్న భజన కార్యక్రమం

7


దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పూర్తి పరిహారం అందేనా?
- అనంతగిరి నిర్వాసితుల ఎదురుచూపులు
- ప్రాజెక్టుకు పోచమ్మ పేరైనా పెట్టలేదని ఆగ్రహం

6


ప్రాజెక్టు నిర్మాణానికి ముందు

బ్రహ్మోత్సవాల కర పత్రాల ఆవిష్కరణ

ఎల్లారెడ్డిపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కర పత్రాలను ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 10 నుంచి 15 వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామన్నారు. ఈ నెల 13న స్వామివారి కల్యాణం, 15న రథోత్సవం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆలయ అర్చకుడు నవీన్‌చారి, కమిటీ సభ్యులు, నాయకులు జితేందర్, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, లింగాగౌడ్, బాబు, బాల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి, అంజాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

కోనరావుపేట ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై

కోనరావుపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండల ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఎస్సైగా పనిచేసిన రాజశేఖర్ రెడ్డి బదిలీపై వెళ్లారు. వేములవాడ టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న ప్రశాంత్ రెడ్డి కోనరావుపేటకు బదిలీపై వచ్చారు.

ఎల్‌వోసీ మంజూరు

వేములవాడ రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రూరల్, మండలంలోని హన్మాజిపేటకు చెందిన జి. మంజుల అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా అత్యవసర చికిత్స కోసం రూ.2,50,000 ఎల్‌వోసీ మంజూరు చేశారు. మంజుల అనారోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆది శ్రీనివాస్ నిమ్స్ వైద్యఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీ మంజూరు చేయించారు.



సొంతింటిపై ఆశలు

- ఇందిరమ్మ ఇళ్ల మార్గదర్శకాలు విడుదల
- 15వ తేదీ నుంచి గ్రామ సభలు
- 15వ తేది లోపు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు
- త్వరలో ఇందిరమ్మ కమిటీలకు ఆమోదం
- నియోజకవర్గానికి 3500 ఇళ్ల లక్ష్యం
- జిల్లాలో 1.10 లక్షల దరఖాస్తులు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

గూడు లేని పేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి విధి విధానాలు రావడంతో దరఖాస్తుదారుల్లో మళ్లీ ఆశలు మొదలయ్యాయి. గత నెలలో ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల కోసం పూర్తి చేసిన ఇందిరమ్మ కమిటీలకు త్వరలో ఆమోదం లభించనుంది. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ, రెండు మున్సిపాలిటీలతోపాటు 255 గ్రామ పంచాయతీల్లో 1610 మందితో ఇందిరమ్మ కమిటీల్లో సభ్యులను నియమించారు.

జిల్లాలో దరఖాస్తులు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో ఆరు గ్యారంటీలకు చేసుకున్న దరఖాస్తులు 1,92,617 వచ్చాయి. అందులో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు 1,10,198 మంది ఉన్నారు. ఇందులో 338 మంది ఇంటి స్థలాల కోసం అమరవీరుల కుటుంబాలకు సంబంధించి 2130 మంది తెలంగాణ ఉద్యమ కారులు దరఖాస్తు చేసుకున్నారు. సొంత స్థలం ఉన్న బలహీనవర్గాలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రకటించిన రూ.5 లక్షల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించారు. గ్రామాల్లో ఈనెల 15నుంచి 20వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. అర్హులైన వారిని గుర్తించి జాబితా రూపొందించనున్నారు. లబ్ధిదారుల్లో స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే స్థోమత లేనివారికి రూ.5 లక్షల మొదటి ప్రాధాన్యంగా అందిస్తారు. స్థలం లేని వారికి 75 గజాలతోపాటు ఇంటి నిర్మాణానికి సహాయం చేయనున్నారు. ఈ క్రమంలో మొదటి విడతగా సిరిసిల్ల, వేములవాడ రెండు నియోజకవర్గాలకు సంబంధించి 3500 ఇళ్ల చొప్పున 7వేలు మంజూరుకానున్నాయి. మరోవైపు త్వరలో ఆమోదం లభించనున్న ఇందిరమ్మ కమిటీల్లో స్థానిక ఎమ్మెల్యే చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

మార్గదర్శకాలు ఇలా..

ప్రభుత్వం పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తోంది. ఇందు కోసం మహిళల పేర్లతో వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటారు. దరఖాస్తు దారుల్లో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే అనర్హులుగా ప్రకటిస్తారు. లబ్ధిదారుల ఎంపికలో దివ్యాంగులకు 5 శాతం, ఎస్సీలకు 20, ఎస్టీలకు పది, బీసీ, మైనార్టీలకు 50, జనరల్ కేటగిరీ కింద 15 శాతం ఇళ్లను కేటాయిస్తారు. నాలుగు దశల్లో డబ్బులను విడుదల చేస్తారు. రూ.5 లక్షల్లో పునాది స్థాయిలో లక్ష, రెండో దశలో రూ.1.25లక్షలు, మూడో దశలో స్లాబ్‌కు రూ.1.75 లక్షలు, ఫినిషింగ్ ఇతర దశలో రూ.లక్ష అందిస్తారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికను ప్రభుత్వం తహసీల్దార్లకు అప్పగించనుంది. లబ్ధిదారుల ఎంపికలో రేషన్ కార్డు తప్పనిసరి కాదని మంత్రి స్పష్టం చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ల వాళ్లు కూడా .

మిగతా 8లో

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


గంభీరావుపేటలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

గంభీరావుపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని, మద్దతు ధర పొందాలని నాయకులు అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోట లింగం, ఎడబోయిన ప్రభాకర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి గౌరిశంకర్, నాయకులు ఎర్ర నర్సయ్య, గోగు లింగంయాదవ్, పెద్దవేణి వెంకటి, జంగం రాజులు, అక్కపల్లి బాలయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరించిన ఉపాధ్యాయులు

ఇల్లంతకుంట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో బుధవారం చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై అవగాహన పెంచాలనే లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 7న మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పాఠశాలలో 8,9,10తరగతుల విద్యార్థులు పోటీలలో పాల్గొనాలని, మండల స్థాయిలో ఈనెల 21 పోటీలు ఉంటాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని 28న జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు చెప్పారు. అన్ని పాఠశాలల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసగౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రేమలత, పావని, తిరుపతి, మండల బాధ్యులు మహేష్‌చంద్ర, అనీల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూకంటికి ఖమ్మం ఈస్తటిక్స్ కవితా పురస్కారం

సిరిసిల్ల రూరల్, నవంబరు 6 (అంధ్రజ్యోతి) : ప్రముఖ కవి, రచయిత తెలంగాణ రచయితల వేదిక పూర్వ అధ్యక్షుడు జూకంటి జగన్నాథంకు ఖమ్మం ఈస్తటిక్ కవిత పురస్కారం ప్రకటించారు. ఏటా కథ, కవిత్వం అందిస్తున్నవారికి పురస్కారాన్ని అందజేస్తారు. జూకంటి జగన్నాథం రాసినకొత్త కవితా సంపుటి 'ఒక కప్పు చాయ్ నాలుగు మేసేజ్‌లు'కు పురస్కారానికి ఎంపిక చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 15వ తేదీన జరిగే సభలో పురస్కారం కింద రూ.40వేల నగదుతోపాటు అందించనున్నట్లు కమిటీ సభ్యుడు రవిమహారాజ్ బుధవారం ప్రకటించారు. జూకంటి జగన్నాథంకు పురస్కారం లభించడంపై మానేరు రచయితల సంఘం అధ్యక్షుడు టీవీనారాయణ, కార్యనిర్వాక అధ్యక్షుడు ఎలగొండ రవి, ప్రధాన కార్యదర్శి అడెపు లక్ష్మణ్, దేవానందం, కిరణ్‌కుమార్,అంకారపు రవి, గణేష్, వంశీ అభినందనలు తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఓటరు నమోదు పత్రాన్ని అందిస్తున్న అధ్యాపకులు

తంగళ్లపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ నమోదు శాతం తక్కువగా ఉంటుందని దానిని అధిగమించాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఎన్నికల్లో మభ్యపెడితే సీ విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఓటు నమోదు, ఓటు హక్కు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహనా, సూపరింటెండెంట్ రమేష్ పాల్గొన్నారు.

వారం రోజుల్లో నిత్యపూజల ధరల పట్టిక

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

వేములవాడ కల్చరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాజన్న ఆలయంలో వారం రోజుల్లో నిత్యపూజల ధరల పట్టిక ఏర్పాటు చేస్తామని ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు. నిత్యపూజలకు సంబంధించి పాత ధరల పట్టిక బోర్డు మార్చకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై 'రాజన్న ఆలయంలో మారని నిత్య పూజల ధరల పట్టిక' అనే శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి రాజన్న ఆలయ ఈవో స్పందించారు. ఆలయంలో ముఖ్య బుకింగ్ కౌంటర్ వద్ద ధరల పట్టికను తెలిపే బోర్డును డీనర్ పద్ధతిన తయారు చేయిస్తామని తెలిపారు. వారం రోజుల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా పౌర సంబంధాల అధికారికి వివరణ ఇచ్చారు.

పాఠశాలకు శుద్ధ జల ప్లాంట్

చందుర్తి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలం ఎనగల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రాచకొండ నాగలింగం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు చేపూరి జ్యోతి - రాజు బుధవారం ప్యూరిఫైర్ వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా మల్లేశం

వేములవాడ టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా కార్యదర్శిగా సిలువేని మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు తెలిపారు. వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సిలివేని మల్లేశంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా అధ్యక్షుడికి, రాష్ట్ర, జాతీయ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వేములవాడకు చేరుకున్న రథయాత్ర


స్వాగతం పలుకుతున్న ప్రతాప రామకృష్ణ


108 కిలోల స్వర్ణ తాపద యంత్రము



రాజన్న ప్రసాదం అందజేస్తున్న ఏఈవో

వేములవాడ కల్చరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామమందిరంలో త్వరలో ఏర్పాటు చేయనున్న 108 కిలోల స్వర్ణ తాపడంతో వచ్చిన శ్రీరామ మహాయంత్రం రథయాత్ర బుధవారం వేములవాడకు చేరుకుంది. ఈ సందర్భంగా హిందువులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం పట్టణ పురవీధుల నుంచి రథయాత్ర రాజన్న ఆలయానికి చేరుకుంది. ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ నేతృత్వంలో అర్చకులు స్వాగతం పలికారు. స్వర్ణతాపడాన్ని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు.

రాజన్నను దర్శించుకున్న పీఠాధిపతి

వేములవాడ రాజరాజేశ్వరస్వామిని ఆది శంకర భగవత్పాద పరంపరాగత మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి దర్శించుకున్నారు. రథయాత్రలో భాగంగా వేములవాడకు వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. రాజన్న ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం, ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు.

సీపీఆర్, ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం

- ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రాణాపాయ సమయంలో సీపీఆర్, ప్రథమ చికిత్స కీలకమని, ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ రోడ్డులోని కే కన్వెన్షన్‌లో బుధవారం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారులకు ఆనుకొని ఉన్న దుకాణాలు, హోటల్‌లు, పంక్చర్ షాపులు, పెట్రోల్ పంపులు నడిపేవారికి సీపీఆర్, ప్రథమచికిత పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగితే మొదట స్పందించేది రహదారి పక్కన ఉన్న వివిధ షాప్‌ల్లో ఉన్న వారేనని, వారికి సీపీఆర్, ప్రథమ చికిత్సపై అవగాహన ఉంటే చాలా వరకు ప్రాణాలు కాపాడవచ్చనే ఉద్దేశంతో రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రమాదాలు జరిగితే సరైన సమయానికి చికిత్స అందక చాలా మంది మరణిస్తున్నారన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుదని, ఆ సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడం, హాస్పిటల్‌కు తరలించి వారి ప్రాణాలను కాపాడడం ముఖ్యమన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలను కాపాడిన వ్యక్తులకు అవార్డు, రివార్డులను అందించనున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, స్పృహతప్పిపడిపోయినా, ఎండెబ్బతగిలినా, పాముకాటుకు గురైనా, గుండెపోటుకు గురైనా స్పందించాలన్నారు. అనంతరం రెనె హాస్పిటల్ కరీంనగర్, లక్ష్మీనరసింహ హాస్పిటల్ వైద్యనిపుణులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీపీఆర్, ప్రథమ చికిత్స విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రథమచికిత్స, సీపీఆర్ కిట్స్ అందించిన అశ్విని హాస్పిటల్, అమృత హాస్పిటల్, రెనె హాస్పిటల్, లక్ష్మీనరసింహ హాస్పిటల్‌ల యాజమాన్యాలను ఎస్పీ అభినందించారు. అంతకుముందు ఎస్పీ కిట్స్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ వసంత్, సీఐలు కృష్ణ, మొగిలి శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆర్ఐలు యాదగిరి, మధుకర్, రమేష్, ఎస్సైలు పాల్గొన్నారు.


సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న వైద్యులు

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ కర్ణన్


కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి కర్ణన్

సిరిసిల్ల రూరల్, నవంబరు 6 (అంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ నిర్వాహకులకు సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలైన పెద్దూర్, చిన్నబోనాల, పెద్దబోనాల, ముష్టిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి తనిఖీ చేశారు. కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం కుప్పల్లో తేమ శాతం, తూకం వేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ప్రత్యేక అధికారి కర్ణన్ మాట్లాడుతూ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. జిల్లాలో ఐకేపీ, సింగిల్ విండోలు, మెప్మా, డీసీఎంఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఇప్పటికే 248 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పత్తిని విక్రయించుకునేందుకు జిల్లాలో ఐదు సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పత్తి రైతులు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని కోరారు.

ధాన్యం బస్తాలకు ముద్ర వేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు తరలించే ధ్యానం బస్తాలపై సెంటర్ పేరు సరాగ్గా కనిపించేలా ముద్ర వేయాలన్నారు. అయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలపై వేసిన స్టాంపులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా ముందుకు వచ్చే రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలని సూచించారు. ఎవరూ ముందుకు రాకపోతే ప్రత్యామ్నాయంగా ఉన్న గోదాములకు తరలించాలని ఆదేశించారు. రైతులు ఎక్కడా ఇబ్బందులు పడకకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయ్, మెప్మా డీఎంసీ రాజేశం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్


మూడు నెలల వ్యవధిలో అన్నాచెల్లెళ్ల ఆత్మహత్య


చందన్‌కుమార్ (ఫైల్)

మల్యాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మూడు నెలల వ్యవధిలో అన్నాచెల్లెలు ఆత్మహత్య చేసుకోవడంతో వారి కుటుంబం లో విషాదం అలుముకుంది. గతనెల 19న మల్యాలకు చెందిన బైరి చందన్ కుమార్ (37) గ్రామ శివారులో గల క్రిమిసంహారక మందు తాగాడు. విషయాన్ని తన మిత్రు లకు ఫోన్ చేసి సమాచారం అందించగా వారు వెంటనే చికిత్స కోసం జగిత్యాలకు అక్కడి నుంచి హైదరాబాద్ తరలించారు. కొన్ని రోజుల తరువాత కరీంనగర్‌కు తీసుకువచ్చి చికిత్స అందిస్తుండగా మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మైగ్రేన్‌తోనే ఆత్మహత్య హత్యాయత్నానికి పాల్పడినట్లు మృతికి ముందు కరీంనగర్ ఆసుపత్రిలో న్యాయమూర్తికి వాంగ్మూలం ఇచ్చిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. బుధ వారం అంత్యక్రియలు నిర్వహించారు. గత ఆగస్టు 13న చందన్‌కుమార్ చెల్లి ఇదే గ్రామంలో ఉంటున్న గుండేటి లావణ్య(32) ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యయత్నం చేయగా చికిత్స పొందుతూ మృతి చెందింది. అన్నాచెల్లెలు ఇద్దరు మూడు నెలల వ్యవధిలోనే మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

ఇసుక లారీ పట్టివేత

మెట్‌పల్లి టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో బుధవారం సీఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ నిర్వహించారు. వాహనాల తనిఖీలో కోరుట్ల నుంచి నిజామాబాదు వైపు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. లారీని సీజ్ చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

ప్రాజెక్టు నిర్మాణానికి ముందు అనంతగిరి గ్రామం


అనంతగిరి గ్రామ సమీపంలో నిర్మించిన అన్నపూర్ణ రిజర్వాయర్


పూర్తి పరిహారం అందేనా?

- అనంతగిరి నిర్వాసితుల ఎదురుచూపులు
- ప్రాజెక్టుకు పోచమ్మ పేరైనా పెట్టలేదు
- అధికారులు మాటతప్పారని ఆగ్రహం
- పునరావాస కాలనీలోనూ సమస్యలే అధికం

ఇల్లంతకుంట, అక్టోబరు 6: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామసమీపంలో 3.5 టీఎంసీల సామర్థ్యంతో గత ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మించింది. ప్రాజెక్టు పూర్తయినా నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం అందలేదు. గ్రామంలో 1600 ఎకరాల పట్టాభూమి, 837 కుటుంబాలతోపాటు 297 మందిని నిర్వాసితులుగా గుర్తించింది. 2013 చట్ట ప్రకారం పరిహారం చెల్లిస్తామని పేర్కొనగా కొంతమంది కోర్టును ఆశ్రయించారు. 2013 చట్ట ప్రకారం పరిహారంగా రూ.12లక్షల54 వేలతోపాటు ఇంటిస్థలాన్ని ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. కోర్టును ఆశ్రయించిన వారికి రూ.5లక్షలతోపాటు ఇంటి స్థలాన్ని కోర్టులో డిపాజిట్ చేశారు. 23 మే 2017ను కటాఫ్‌గా నిర్ణయించిన ప్రభుత్వం 2019లో పరిహారం చెల్లించి 2020లో గ్రామాన్ని ఖాళీ చేయించింది. నిర్వాసితులకు ముంపునకు గురైన గ్రామ సమీపంలోనూ, తంగళ్లపల్లి మండలం పద్మనగర్ పరిధిలోకి వచ్చే ప్రాంతంలోనూ ఇళ్ల స్థలాలను ఇచ్చారు.

కటాఫ్ తేదీ డిమాండ్

తమకు పరిహారం 2019న ఇచ్చినందున దానినే కటాఫ్ తేదీగా పరిగణలోకి తీసుకోవాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. రెండేళ్లలో 120 మంది 18 ఏళ్లు నిండిన వారు, 67 మంది వివాహమైన వారు ఉన్నారు. ఇంటి కొలతల విషయంలో అన్యాయం జరిగిందని అధికారుల దృష్టికి తేగా మరోసారి సర్వే నిర్వహించారు. వారికి కూడా ఇంత వరకు న్యాయం జరగలేదు.

ప్రాజెక్టుకు పోచమ్మ పేరు పెట్టలేదు

అనంతగిరి గ్రామస్థుల ఆరాధ్య దైవమైన ముత్యాల పోచమ్మ పేరును ప్రాజెక్టుకు పెట్టాలని ముందు నుంచి గ్రామస్థులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాన్ని ఖాళీ చేసే వరకు సరేనన్న అధికారులు తర్వాత తమ పరిధిలో లేదని చేతులెత్తేశారు. ప్రాజెక్టుకు అన్నపూర్ణ రిజర్వాయర్‌గా నామకరణం చేశారు.

పునరావాస కాలనీల్లో సమస్యల తిష్ట

అనంతగిరి నిర్వాసితులకు గ్రామ సమీపంలో కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు జరగలేదు. పాఠశాలకు ప్రహరీ లేదు. సరైన మురుగునీటి కాలువలు లేవు. డివైడర్ పూర్తి కాలేదు. తంగళ్లపల్లి సమీపంలోని కాలనీలో సౌకర్యాలు లేక ఇంటిస్థలాలు పొందినవారు నిర్మాణాలు చేపట్టడం లేదు.

కలగా పర్యాటక గుర్తింపు

మూడు గుట్టల మధ్య నిర్మించిన అన్నపూర్ణ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా మారుస్తామన్న హామీ కలగానే మిగిలిపోయింది. అప్పటి సీఎం కేసీఆర్ సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో హామీ ఇచ్చారు. అన్నపూర్ణ రిజర్వాయర్‌లో చేపలు పట్టుకునే హక్కుతో పాటు ఫిష్‌మార్కెట్ ఏర్పాటు చేస్తామన్న హామీకూడా నెరవేర లేదు.

18 సంవత్సరాల ప్యాకేజీ అందలేదు



అల్లెపు నవీన్‌కుమార్, నిర్వాసితుడు అనంతగిరి

ప్రభుత్వం కటాఫ్ తేదీని నిర్ణయించినప్పుడే పరిహారం ఇవ్వ లేదు. పరిహారం ఇచ్చే నాటికి నాకు 18 సంవత్సరాలు దాటాయి. ఇంతవరకు పరిహారం ఇవ్వలేదు. విద్య, ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి.

ఫ్యామిలీ ప్యాకేజీ రాలేదు



గోకులకొండ రాజు, నిర్వాసితుడు అనంతగిరి

కటాఫ్ తేదీ తర్వాత వివాహమైంది. దీంతో ఫ్యామిలీ ప్యాకేజీ రాలేదు. నాలుగేళ్లవుతున్నా నిర్వాసితుల సమస్యలు తీర లేదు. రేషన్‌కార్డులు లేకపోవడంతో ఆరోగ్యశ్రీ వర్తించడం లేదు. పునరావాస కాలనీలో సమస్యలు ఉన్నాయి.




అనంతగిరి గ్రామస్థులు నివసిస్తున్న పునరావాస కాలనీ, గ్రామ పంచాయతీ కార్యాలయం

క్రైం కార్నర్

యువకుడి ఆత్మహత్య

శంకరపట్నం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలో కారులోన్ తీర్చలేక మనస్తాపంతో దాసారపు శ్యామ్ (27) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాసారపు శ్యామ్ మూడేళ్ల క్రితం రుణంలో కారు తీసుకొని హైదరాబాద్‌లోని ఓ కంపెనీలో నడిపిస్తున్నాడు. కారు ఈఎంఐలు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పలుమార్లు తల్లిదండ్రులకు చెప్పుకొని బాధపడేవాడు. దీపావళి పండుగకి హైదరాబాద్ నుంచి మెట్‌పల్లికి వచ్చి తల్లిదండ్రులతో పాటే ఉంటున్నాడు. మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు పనికి వెళ్లాక శ్యామ్ ఒక్కడే ఇంటి వద్ద ఉన్నాడు. సాయంత్రం 4గంటల సమయంలో శ్యామ్‌కు అతని తమ్ముడు కళ్యాణ్ ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో పక్కింటి వారికి ఫోన్ చేశారు. దీంతో వారు ఇంట్లోకి వెళ్లి చూడగా శ్యామ్ వంటగదిలోని ఇనుప పైపుకు చీరతో ఉరేసుకొని కనిపించాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కారులోన్ తీర్చలేక మనస్తాపానికి గురై శ్యామ్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి దాసారపు ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జరిమానా

శంకరపట్నం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు బుధవారం హుజూరాబాద్ కోర్టు జరిమానా విధించింది. శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీసులు తనిఖీలు నిర్వహించి డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను బుధవారం హుజూరాబాద్ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ కోర్టు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఈశ్వరయ్య ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

వెల్గటూర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీపతి మహేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం కొండపూర్ గ్రామానికి చెందిన శ్రీపతి మహేష్ ద్విచక్ర వాహనంపై వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామానికి వెళ్తున్నాడు. ఇదే క్రమంలో కొత్తపల్లి వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ క్రమంలో మహేష్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రున్ని 108 వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

స్వగ్రామం చేరిన వలసజీవి మృతదేహం

రాయికల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్‌వెళ్లి అనారోగ్యంతో మృతి చెందిన వలసజీవి మృతదేహం బుధవారం స్వగ్రామం చేరుకుంది. మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామానికి చెందిన పాల కుర్తి అశోక్ గత నెల 25న గుండెపోటుతో మస్కట్ (ఓమన్)లో మృతి చెందాడు. మృతదేహం రావడానికి మస్కట్‌లోని పలువురు అక్కడి అధికారులతో మాట్లాడి ఆర్థిక సహాయం అందించి మృతదేహానికి రవాణా ఖర్చులు భరించి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నుంచి ఒడ్డెలింగాపూర్‌కు ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేసింది. మృతదేహం స్వగ్రామం చేరడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

మెట్‌పల్లి టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 12వ వార్డులో మహిళ మెడలోనుంచి నిందితులు పుస్తెలతాడును అపహరించారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని 12వ వార్డుకు చెందిన కందనవేణి వాణి తన కుమారుడికి ఇంటి సమీపంలో ఆడిపించుకుంటు అన్నం తినిపిస్తోంది. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు నిందితులు మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును అపహరించుకుపోయారు. వాణి అరవడంతో చుట్టు పక్కలవారు రాగా గమనించిన నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడు అపహరణకు గురైనట్టు సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

సైదాపూర్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కేపల్లి గ్రామానికి చెందిన వేముల మధునయ్య(68) అనే వ్యక్తి బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మధునయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. బుధవారం జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మధునయ్య కూతురు పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీ..

- ఇద్దరికి గాయాలు

పెద్దపల్లి రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లి మండలంలోని గొల్లపల్లి బస్టాప్ వద్ద కారు, బైక్ ఢీకొని ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. పెద్దపల్లి నుంచి గోదావరిఖని వైపు కారులో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి వెళ్తుండగా అప్పన్నపేట గ్రామానికి చెందిన యువకుడు ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతున్న క్రమంలో బైక్‌కు కారు ఢీకొట్టింది. దీంతో కారు రోడ్డు కిందకి దించడంతో కారులో ఉన్న జిల్లా అధికారికి గాయాలు కాగా, ద్విచక్ర వాహనదారుడు గాయాల పాలయ్యాడు.

లారీ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

సిరిసిల్ల క్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా వద్ద బుధవారం నడుచుకుంటూ వెళ్తున్న మహిళకు లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన పత్రి బాలవ్వ (42)కు తీవ్రగాయాలయ్యాయి. బాలవ్వ సిరిసిల్లలో తోపుడు బండిపై వీధుల్లో తిరుగుతూ పాత సామగ్రి కొనుగోలు చేస్తుంది. తిరిగి కాలినడకన ఇంటికి వెళ్తోంది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బాలవ్వను లారీ ఢీకొంది. ఆమె కిందపడి తలకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్సకోసం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు .

గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

శంకరపట్నం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామపంచాయతీ ముందు ఉన్న గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం ఉదయం గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ వద్దకు వచ్చి చూడగా ట్రాక్టర్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి రాజేష్‌కు తెలుపగా రాజేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

జాతీయ రహదారిపై కారును ఢీ కొట్టిన లారీ

శంకరపట్నం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ శివారులోని జాతీయ రహదారిపై బుధవారం కారును లారీ ఢీ కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కారును వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పింది.

ఆర్చరీ క్రీడాకారుడిని అభినందించిన కలెక్టర్


క్రీడాకారున్ని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి కల్చరల్/ఎలిగేడు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి ఆర్చ రీ పోటీలకు ఎంపికైన ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తాని పర్తి యశ్వంత్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అభినందించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో ఈనెల4న జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొన్న యశ్వంత్ అండర్17 బాయ్స్ కాంపౌండ్ విభాగం లో కాంస్య పతకాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. గుజరాత్ రాష్ట్రంలో ఈనెల 11,12 తేదీల్లో జరిగే జాతీయ స్థాయి క్రీడలకు జిల్లా విద్యార్థి ఎంపిక కావడంపై కలెక్టర్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన


జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందిస్తున్న కలెక్టర్

పెద్దపల్లికల్చరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన కళా ఉత్సవాలలో గట్టేపల్లి విద్యార్థులు నాటికల విభాగంలో పాల్గొని ప్లాస్టిక్ తో ప్రమాదం అనే నాటికను ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎంపికైనారు.ఈసందర్భంగా విజేతలైన విద్యార్థులను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. కళా రంగంలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాధికారి డి.మాధవి, అకడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పీ.ఎం. షేక్, కళా ఉత్సవాలు జిల్లా ఇన్చార్జి జి. జగదీశ్వర్, పాఠశాల హెచ్ ఎం. అన్నపూర్ణ , అభినందించారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ రాజమల్లును అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. డిసెంబర్ నెల చివరిలో మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరి విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి


సాయికృష్ణ(ఫైల్)


తాండ్ర శ్రీహాస్(ఫైల్)

కరీంనగర్ క్రైం, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కరీంనగర్-జగిత్యాల రోడ్డులో ట్రినిటి కళాశాల దగ్గర మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కొత్తపల్లిలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన చిలుముల సాయికృష్ణ (23), వీణవంక మండలం చల్లూరుకు చెందిన తాండ్ర శ్రీహాస్(20) మృతిచెందగా జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన మామిడిపల్లి నాగరాజు(21)కు తీవ్ర గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్లు వేయకుండా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయటంతో ఇద్దరి ప్రాణాలు గాలిలో కలిశాయని మృతుల కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆరోపించారు. మృతుల కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీరు ముగ్గురు స్నేహితులు కాగా కొంత కాలంగా కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల సమీపంలో ఒక గదిని అద్దెకు తీసుకుని ఓ రెస్టారెంట్‌లో ఉద్యోగం చేస్తున్నారు. మంగళవారం రాత్రి 11 గంటలకు రెస్టారెంట్‌లో విధులు ముగించుకుని ఒక హోటల్‌కు వెళ్లి భోజనం పార్సిల్ తీసుకుని బైక్‌పై గదికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. బైక్ ముందు వెళ్తున్న లారీని డ్రైవర్ అకస్మాత్తుగా పక్కకు తిప్పాడు. దీంతో బైక్ అదుపుతప్పి లారీని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ముగ్గురు లారీ వెనుకభాగంలో చిక్కుకున్నారు. అలాగే 100 మీటర్ల దూరం వరకు వారిని లారీ ఈడ్చుకెళ్లింది. తీవ్ర గాయాలైన సాయికృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీహాస్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. నాగరాజు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చేతికందివచ్చిన కొడుకులు మరణం వార్తతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. నిర్లక్ష్యంగా, లారీని నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని సాయికృష్ణ తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రెండో టౌన్ పోలీసులు తెలిపారు. మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చర్యలు

- మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లిరూరల్, నవంబర్, 6 (ఆంధ్రజ్యోతి) : మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసినా, తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని వేంపేట గ్రామం నుంచి అక్రమంగా ఆటోలో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా బుధవారం సీఐ నిరంజన్‌రెడ్డి పట్టుకున్నారు. సిబ్బందితో కలిసి వేంపేట శివారులో వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానస్పదంగా నిజామాబాద్ జిల్లాకు వెళ్తున్న టీఎస్ 07యూఎఫ్6840 నంబర్ గల ట్రాలీ ఆటో ను ఆపి తనిఖీ చేశారు. వాహనంలో సుమారు 20 కింటాళ్ల బియ్యాన్ని సంచుల్లో తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంతో పాటు ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన పద్మ రంజిత్ కుమార్ అనే ఆటో డ్రైవర్ ఎలాంటి అనుమతులు లేకుండా బియ్యాన్ని నిజామాబాద్‌కు తరలించి అక్కడి నుంచి మహారాష్ట్రలో విక్రయించడానికి తరలిస్తున్నట్టు ఒప్పుకున్నాడు. దీంతో రేషన్ బియ్యంతో పాటు వాహనం, నిధింతుడుని అదుపులోకి తీసుకుని మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఎస్సై చిరంజీవి కేసు నమోదు చేసుకుని స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులకు అప్పగించారు.

విరిగిన స్తంభం.. తప్పిన పెను ప్రమాదం

వీర్నపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో ప్రధాన రహదారిపై ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలకు ధాన్యం తరలిస్తున్న లారీ తగలడంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభం విరిగి ఇంటిపై పడింది. దీంతో ఆ కుటుంబంలోని ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రమాదం జరిగినప్పుడు విద్యుత్ స్తంభం దగ్గర ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్తంభం విరిగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం జరిగిందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ధాన్యం లారీని అక్కడి నుంచి తరలించారు. విద్యుత్ తీగలను సరిచేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ రమేష్ తెలిపారు.


లారీ తగలడంతో తెగిపడ్డ విద్యుత్ తీగలు

విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే..

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్

సిరిసిల్లటౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సాంఘిక సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో విద్యార్థుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ అన్నారు. బుధవారం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో సంక్షేమ హాస్టల్స్, గురుకులాల పాఠశాలలో అనేక సంఘటనలతో విద్యార్థులు మరణించారని ఆరోపించారు. కొందరు విద్యార్థులు పాము కాటుకు గురికాగా, మరికొందరు ఫుడ్‌పాయిజన్‌తో మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌కు, గురుకులాలకు విద్యార్థులను పంపించడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారని అన్నారు. కొమరం భీం జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో దాదాపు 60 మంది విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు గురికాగా అందులో ముగ్గురు విద్యార్థుల పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారని అందులో ఒక్క విద్యార్థి వెంటిలేటర్‌పై ఉన్నారని అన్నారు. విద్యాశాఖ, గిరిజన శాఖ మంత్రిగా కొనసాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బాధిత విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించక పోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థపై, విద్యార్థుల సంక్షేమంపై దృష్టి పెట్టకుంటే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు షేక్ సికిందర్, నాయకులు ఎస్‌కే బాబా, మెట్టెల సాయిదీప్, వల్లబోజు రమణచారి, కణుకుంట్ల వెంకటరమణ, గాజుల మనిదీప్, గుజ్జె తరుణ్, రాచమల్లు మోహన్, హాశ్వక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

శంకరపట్నం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కొత్తగట్టు శివారులో బైక్ అదుపుతప్పి తల్లి, కొడుకు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు సూత్రాల సంపత్ అతని తల్లి లక్ష్మితో కలిసి బోర్నపల్లిలోని సోదరి ఇంట్లో శుభకార్యానికి హాజరై బైక్‌పై తిరిగి వస్తుండగా కొత్తగట్టు శివారులో గుంతలో పడి బైకు అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. సంపత్, అతని తల్లి లక్ష్మికి తీవ్ర గాయాలు కాగా పోలీసులు క్షతగాత్రులను హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో పతకాలు సాధించాలి

డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్



ఉమ్మడి జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో మంచి ప్రతిభ కనబరిచి ఎక్కువ పతకాలు సాధించాలని కరీంనగర్ జిల్లా యువజన క్రీడాశాఖాధికారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నగరంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లాస్థాయి అండర్-14, 17 బాలుర రెజ్లింగ్ పోటీలను బుధవారం డీవైఎస్‌వో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కరీంగర్ జిల్లాకు క్రీడలపరంగా మంచి పేరుందని, దీనిని కొనసాగించేందుకు క్రీడాకారులు శ్రమించాలన్నారు. క్రీడాకారులు నిత్య సాధనతో మెరుగైన ఫలితాలు సాధించగలరన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు వంద మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 8 నుంచి హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుకుమార్, ఫిజికల్ డైరెక్టర్లు ఎ శంకరయ్య, వి పూర్ణసాయి అఖిల్, సైనిక్ పాఠశాల రెజ్లింగ్ కోచ్ ఎం వంశీకృష్ణ, పీఈటీ సఫియా, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎస్‌యూ ఖో-ఖో పోటీల విజేత ఎస్సారార్ జట్టు



శాతవాహన యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఖో-ఖో పోటీల విజేత ఎస్సారార్ కళాశాల జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): శాతవాహన యూనివర్సిటీ నిర్వహించిన అంతర కళాశాల ఖో-ఖో పోటీల విజేతగా ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జట్టు నిలిచింది. అలగప్ప యూనివర్సిటీలో నిర్వహించనున్న అంతర యూనివర్సిటీ పోటీలకు కళాశాలకు చెందిన జె గణేశ్, ఎం కిశోర్, కె శ్రీరాం, సీహెచ్ అఖిల్, పి వెంకటేశ్, బి గణపతి, జి తిరుమలేష్, ఎం రాహుల్, ఎల్ వర్ధన్‌లు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల జట్టును ప్రిన్సిపాల్ డాక్టర్ కె రామకృష్ణ, అధ్యాపకులు పడాల తిరుపతి, ఎం మల్లారెడ్డిలు అభినందించారు.

ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ కోచ్‌గా అజీమ్

జగిత్యాలరూరల్, నవంబరు6 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలంలోని కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో పీడీగా పనిచేస్తున్న అజీమ్ ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ కోచ్‌గా ఎంపికయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగనున్న ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-19 బాలికల, బాలుర బాస్కెట్‌బాల్ పోటీలకు కోచ్‌గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరితాదేవి, వైస్‌ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయ బృందం అజీమ్‌ను అభినందించారు.

ఎన్టీపీసీ @50

ఏ దేశమైనా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ తప్పనిసరి. దేశంలో విద్యుత్ అవసరాలను తీర్చేందుకు 1975 నవంబరు 7న నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎన్‌టీపీసీ) సంస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎన్టీపీసీ ఆవిర్భావంతో దేశీయ విద్యుత్ రంగంలో నూతన శకం ప్రారంభమైంది. ప్రస్తుతం దేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో నాలుగో వంతుకుపైగా (76,475.68 మెగావాట్లు) ఎన్టీపీసీ ఉత్పత్తి చేస్తోంది. థర్మల్, గ్యాస్, జల విద్యుత్, సోలార్ విద్యుత్ ఉత్పత్తితోపాటు బొగ్గు గనుల నిర్వహణ, గ్యాస్ నిక్షేపాల అన్వేషన(ఎక్స్‌ప్లోరేషన్), కన్సల్టెన్సీతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర సంస్థలకు అందజేయడం, ఇలా అంచెలంచెలుగా ఎదిగిన ఎన్టీపీసీ గురువారంతో 49 ఏళ్లు పూర్తి చేసుకొని 50వ వసంతంలోకి అడుగు పెడుతూ స్వర్ణోత్సవాలకు సిద్ధమైంది.

- స్వర్ణోత్సవాలకు ఏర్పాట్లు
- నేడు ఆవిర్భావ దినోత్సవం

జ్యోతినగర్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : దేశీయ విద్యుత్ అవసరాలను తీర్చడంతోపాటు ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధిలో ఎన్టీపీసీ కీలకపాత్ర పోషిస్తున్నది. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తంలో నాలుగో వంతు ఎన్టీపీసీ నుంచి లభిస్తున్నది. విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఎన్టీపీసీ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌గా ఉన్న ఎన్‌టిపిసి 14 ఏళ్ల క్రితం ఎన్టీపీసీ లిమిటెడ్‌గా అవతరించింది. 36 బొగ్గు ఆధారిత(థర్మల్), 7 గ్యాస్ (నాఫ్తా), 15 సోలార్ ప్రాజెక్టులు, 2 జల విద్యుత్ ప్రాజెక్టులు, ఒక విండ్, 9 జాయింట్ వెంచర్(సంయుకత్త రంగం)లో మొత్తం 97 ప్లాంట్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 76,475.68 మెగావాట్ల స్థాపిత సామర్థ్యంగల సంస్థ 2032 నాటికి 1.28 లక్షల మెగావాట్ల సామర్థ్యానికి విస్తరించడానికి ప్రణాళికలను రూపొందించింది. ఎన్టీపీసీ గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 420 బిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి జరిపింది.

నిరంతర అభివృద్ధి..

ఎన్టీపీసీ అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనిస్తోంది. గత దశాబ్ద కాలంలో రికార్డుస్థాయిలో స్థాపిత సామర్థ్యాన్ని విస్తరించింది. మొత్తం దేశం స్థాపిత సామర్థ్యంలో 16 శాతం ఎన్టీపీసీకి ఉండగా ప్రస్తుత సంస్థ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 76,475 మెగావాట్లకు చేరింది. దేశవ్యాప్తంగా సుమారు 2 లక్షల కోట్ల రూపాయల నిధులతో కొత్త విద్యుత్ కేంద్రాల నిర్మాణాలు(ఎన్టీపీసీ, జాయింట్ వెంచర్) వివిధ దశల్లో ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పాటు ఈ ఆర్థిక సంవత్సరం ఎన్టీపీసీ గణనీయమైన లాభాలను ఆర్జించింది. గత 49 ఏళ్లలో ఎన్టీపీసీకి ఉత్పత్తి, సేఫ్టీ, సీఎస్ఆర్, మానవ వనరులు, పర్యావరణ పరిరక్షణ, పరిపాలన, నాణ్యత, బెస్ట్‌ప్లేస్ టు వర్క్ తదితర అన్ని అంశాల్లో పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయి.

బొగ్గు గనుల నిర్వహణ..


ఎన్‌టీపీసీ లిమిటెడ్ స్వయంగా బొగ్గు గనుల నిర్వహణకు పూను కున్నది. గత దశాబ్దకాలంగా దేశం లోనే అత్యధిక మొత్తంలో బొగ్గును వినియోగిస్తున్న ఎన్టీపీసీ గత ఆర్థిక సంవత్సరం రికార్డు స్థాయిలో 250 మిలియన్ టన్నుల బొగ్గును విని యోగించినట్లు అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ఇంధన కొరతను ఎదుర్కొనడానికి దేశవ్యాప్తంగా 10 బొగ్గు బ్లాకులు(107 బిలియన్ మెట్రిక్ టన్నులు) ఎన్టీపీసీకి ఉన్నాయి. సాంప్రదాయేతర పద్ధతుల ద్వారా చిన్న విద్యుత్ కేంద్రాలను నెలకొల్పేందుకు ప్రణాళికలు సంస్థ రూపొందించింది. సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 50,000 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఎన్టీపీసీ భావిస్తున్నది. దీనిలో ప్రధానంగా సోలార్, పవన, జియోథర్మల్ విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించింది.



రామగుండంలోని ఎన్టీపీసీ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు

స్వర్ణోత్సవాలకు రెడీ..

ఈ ఏడాదితో 50వ వసంతంలోకి అడుగుపెట్టిన ఎన్టీపీసీ స్వర్ణోత్సవాలను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఎన్టీపీసీ ప్రాజెక్టుల ప్రాంతాల్లో, కార్పొరేట్ సెంటర్(ఢిల్లీ)లో స్వర్ణోత్సవాలను జరుపుకునేందుకు ఏర్పాట్లు జరగుతున్నాయి. ఇందులో భాగంగా సాంస్కృతిక, క్రీడోత్సవాలను నిర్వహించనున్నది. అలాగే 50 ఏళ్ల సందర్భంగా ఉద్యోగులకు ప్రత్యేక కానుకను ప్రకటించే అవకాశముంది.



గుజరాత్ రాష్ట్రంలోని అంతా విద్యుత్ కేంద్రం (గ్యాస్)

గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం..

థర్మల్(బొగ్గు ఆధారిత) విద్యుత్ కేంద్రాల నిర్వహణ కోసం నెలకొల్పిన ఎన్టీపీసీ మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గ్రీన్ ఎనర్జీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. కాలుష్య నివారణలో భాగంగా దేశ వ్యాప్తంగా సోలార్, పవన, జియో థర్మల్, జల విద్యుత్‌ను విస్తరిస్తోంది. ఇప్పటికే పదుల సంఖ్యలో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పి ముందుకు సాగుతున్నది.



రామగుండంలోని ఎన్టీపీసీ

గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణపై గ్రామ సభ

చిగురుమామిడి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో బుధవారం గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ భూసేకరణ నోటిఫికేషన్‌పై గ్రామ సభ నిర్వహించారు. కరీంనగర్ ఆర్డీవో కె.మహేశ్వర్ మాట్లాడుతూ గౌరవెల్లి కెనాల్ భూసేకరణలో భాగంగా గ్రామంలో భూమిని కెనాల్ పనులకు వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. భూములు కోల్పోతున్న రైతుల వివరాలను అధికారులు గ్రామ సభలో చదివి వినిపించారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాములు, డీఈ ప్రశాంత్ ఏఈ నెహ్రూ, ఆర్‌ఐ అరుణ్‌కుమార్, రైతులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు ముత్తోజు శ్రీనివాస్

సుభాష్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకార వృత్తిని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు ముత్తోజు శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగరంలోని ప్రెస్‌భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్లో కార్పొరేట్ జువెల్లరీ సంస్థల వల్ల స్వర్ణకార వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారు పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చేతిలో పనిలేక, ఉండేందుకు ఇల్లు లేక, పిల్లలను చదివించుకోలేక, ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిలో సుమారు 200 మంది వరకు స్వర్ణకారులు బలవన్మరణాలకు పాల్పడ్డారని తెలిపారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తమ వృత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి ఆంధ్రప్రదేశ్ మాదిరిగా తెలంగాణలో కూడా స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కడార్ల శివప్రసాద్, ప్రధానకార్యదర్శి కట్ట జగన్, కోశాధికారి కడార్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు రావుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కడార్ల చంద్రశేఖర్, వెగ్గలం రామకృష్ణ, రాష్ట్ర నాయకులు కట్ట రాజబ్రహ్మం, ముత్తోజు మహేశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సామూహిక కార్తీక దీపోత్సవం



దీపాలు వెలిగిస్తున్న మహిళలు

వేములవాడ కల్చరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కార్తీకదీపోత్సవం కొనసాగుతుంది. బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో మహిళలు పెద్ద సంఖ్యలో సామూహిక కార్తీక దీపాలను వెలిగించారు. ఓం, లింగాకారం, స్వస్తిక్ ఆకృతుల్లో దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కోరం గ్రామానికి చెందిన వెంకటేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం చేపట్టారు. అంతకుముందు ఆలయ ఏఈవో జయకుమారి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ధర్మపురి, (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో ఐదో రోజు బుధవారం గోదావరి హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకుని స్థానిక లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుంచి వేదపండితులు, అర్చకులు, గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ నదీ మాతను వేడుకున్నారు. రాత్రి వరకు నదీ మాతకు హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి గోదావరి నదిలో వదిలారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేద పండితులు పాలెపు ప్రవీణ్‌శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమ ణాచారి, నరసింహమూర్తి, ఆలయ అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, అర్చకులు అరుణ్‌కుమార్, అశ్విన్, వంశీకృష్ణ, విజయ్, నవీన్, మోహన్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



ధర్మపురిలో గోదావరి వద్ద హారతి

రాష్ట్రస్థాయి ఆర్బీఐ క్విజ్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

గణేశ్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ అటానమస్ కళాశాలకు చెందిన బీబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులు జే విశ్వతేజ, జే సిద్ధార్థలు ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్‌లో నిర్వహించిన ప్రోగ్రాంలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి ఆర్బీఐ క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. వీరు నవంబరు 18వ తేదీన హైదరాబాదులో నిర్వహించే ఆర్బీఐ క్విజ్ పోటీలలో ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ క్విజ్ పోటీలు విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఉపయోగపడతాయన్నారు. రాష్ట్ర స్థాయిలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కరీంనగర్ లీడ్ బ్యాంకు మేనేజర్ టీవీఎస్ఆర్ ఆంజనేయులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కొడిమ్యాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 68వ ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా అండర్ 14 వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. టోర్నమెంట్‌లో బాలికల విభాగంలో రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రథమ బహుమతిని, బాలుర విభాగంలో ప్రథమ బహుమతిని జగిత్యాల జట్లు కైవసం చేసుకున్నాయి. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, ఎంఈవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జీవన్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ లక్ష్మీనాయక్, ప్రెజిడెంట్ విశ్వప్రసాద్, మండల సెక్రెటరీ రాజమల్లయ్య, పీడీలు అనూప్‌రెడ్డి, వీరుపాల్‌రెడ్డి, దేవయ్య, హరీష్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, మహేష్, అజీం, ప్రభాకర్, అనిల్, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





బాలికల విభాగంలో ప్రథమ బహుమతి పొందిన సిరిసిల్ల జట్టు, బాలుర విభాగంలో ప్రథమ బహుమతి పొందిన జగిత్యాల జట్టు

ప్రభుత్వం వైద్యులకు అండగా ఉంటుంది

మంత్రి పొన్నం ప్రభాకర్

సుభాష్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం వైద్యులకు అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు బుధవారం కరీంనగర్‌లోని ఐఎంఏ హాల్లో కరీంనగర్ ఐఎంఏ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్లపై దాడులు చేస్తే ఉపేక్షించేదిలేదన్నారు. డాక్టర్లు కూడా విలువలతో కూడిన వైద్యం అందించాలని కోరారు. ఆసుపత్రుల ఏర్పాటు కోసం సింగిల్‌విండో విధానం ఏర్పాటు చేయాలని వైద్యులు కోరిన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లాలో 16 మండలాలు ఉన్నాయని ప్రతినెల ఓ మండలం చొప్పున ఆధ్వర్యంలో ఐఎంఏ ఆధ్వర్యం లో వైద్య శిబిరం నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ గురుకులాలు మోడల్ స్కూలు, ఇతర పాఠశాలల్లో కూడా అవగాహన కార్యక్రమాలు వైద్య సేవలు అందించాలని కోరారు ఇటీవల కాలంలో చాలా మంది గుండెపోటుకు గురవుతున్నారన్నారు. అందుకు పలు రకాలు కారణాలు ఉన్నప్పటికీ అందులో అత్యధిక మోతాదులో మందులు రాయడం కూడా ఒక కారణం అనే ప్రచారం జరుగుతోందన్నారు. దీనిపై వైద్యులు దృష్టి సారించాలన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్లపై దాడులు జరగడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, కార్యదర్శి డాక్టర్ నవీన్ కుమార్, కోశాధికారి డాక్టర్ విజయ్ కుమార్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ రామ్‌కిరణ్, మాజీ కార్యదర్శి డాక్టర్ వెంకటరెడ్డి, మాజీ కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు, మాజీ అధ్యక్షుడు డాక్టర్ బీఎస్ రావు, డాక్టర్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి, ఎలెక్ట్ అధ్యక్షుడు డాక్టర్ పి కిషన్, డాక్టర్ కవిత డాక్టర్ ఎమ్మెల్యేస్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఐఎంఏ కార్యవర్గం

పీజీ కళాశాలను సందర్శించిన వైస్‌ఛాన్స్‌లర్

కోల్‌సిటీటౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలను బుధవారం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ యు.ఉమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్నటువంటి సదుపాయాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, తరగతులకు హాజరుకావాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులకు అవసరమైనటువంటి కంప్యూటర్ ల్యాబ్, ఇతర సౌకర్యాలను త్వరలోనే సమకూరుస్తానని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ రమేష్‌రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, అజయ్‌కుమార్, సావిత్రి, యాదయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం డిపోలో నిలిచిన సరఫరా

- రెండు రోజులుగా సాంకేతిక లోపం అంటున్న అధికారులు
- ధరల పెంపుపై జోరుగా ప్రచారం

కరీంనగర్ క్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా మద్యం డిపోల నుంచి రిటైల్ షాపులకు మద్యం సరాఫరా మంగళవారం నుంచి రెండు రోజులుగా నిలిచిపోయింది. మద్యం వ్యాపారులు ఆన్‌లైన్ ద్వారా మంగళవారం, బుధవారం మద్యం కొనుగోలుకు చలాన్ చెల్లించినప్పటికీ ఇన్‌వాయిస్ రావటం లేదు. మద్యం డిపో సైట్ ఓపెన్ కావటం లేదు. మద్యం ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వం 'సీటెల్' సైట్ ద్వారా అమ్మకాలు సాగిస్తున్నది.

జిల్లాల్లోని మద్యం డిపోలకు కేటాయించిన కోడ్ ఆధారంగా ఆయా డిపోల పరిధిలోని మద్యం దుకాణా లైసెన్స్‌దారులు చలాన్‌లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయగానే మద్యం స్టాక్‌ను చూపిస్తుంది. వ్యాపారులు తమకు అవసర మున్న మద్యం సెలెక్ట్ చేసకున్న తరువాత ఇన్‌వాయిస్ వస్తుంది. ఇన్‌వాయిస్ ఆధారంగా మద్యం డిపో నుంచి స్టాక్‌ను మద్యం షాపులకు పంపిస్తుంటారు. అయితే రెండు రోజులుగా సీటెల్ సైట్ ఓపెన్ కానందున దుకాణాలలో మద్యం సరుకు అయిపోవస్తుందని ఆందోళన చెందుతున్నారు. సైట్‌లో సాంకేతిక లోపం తలెత్తిన కారణంగానే సైట్ ఓపెన్ కావటం లేదని మద్యం డిపో అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. రెండు రోజుల్లో మద్యం ధరలు ప్రభుత్వం పెంచనుందని ఈ కారణంగానే ప్రభుత్వమే సైట్‌ను నిలిపివేసిందనే ప్రచారం మద్యం వ్యాపారుల్లో చర్చ జరుగుతోంది.

కరీంనగర్ మద్యం డిపో ద్వారా కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన 192 వైన్‌షాపులు, 56 బార్‌లకు మద్యం సరఫరా అవుతున్నది. కరీంనగర్ మద్యం డిపోలో రోజుకు 3 కోట్ల వ్యాపారం సాగుతుంది. ఈ లెక్కన 6 కోట్ల వ్యాపారం నిలిచిపోయింది. అయితే ధరలు పెరుగుతున్నాయనే ప్రచారం నేపథ్యంలో పాత ధరలకు కొనుగోలు చేయాలనే ఉద్దేశంలో పెద్ద ఎత్తున మద్యం కొనుగోలుకు వ్యాపారులు చలాన్‌లు చెల్లించి సిద్ధమయ్యారు. తీరా మద్యం కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తుండగా రెండు రోజుల నుంచి సైట్ తెరుచుకోలేక పోవటంతో వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విస్కీ ఫుల్ బాటిల్‌పై 70 రూపాయలు, బీరుపై రూ.20 వరకు ధరలు పెరిగే అవకాశముందని సమాచారం.

న్యూస్ బాక్స్

వృద్ధులకు పండ్లు పంపిణీ

ఎల్లారెడ్డిపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీలక్ష్మీబాయి జన్మదిన సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధుల డే కేర్ సెంటర్‌లోని వృద్ధులకు బుధవారం పండ్లను పంపిణీ చేశారు. విద్యతో పాటు పలు సామాజిక సేవలో పాలు పంచుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, డీన్ విజయ్‌కుమార్, ఏవో శేఖర్, ఇన్‌చార్జీలు దివ్య, పూర్ణిమ, బాపురెడ్డి, నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ కమిషన్ చైర్మన్‌ను కలిసిన విజయ్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్‌గా నియామకమైన కోదండరెడ్డి, సభ్యురాలు మరికంటి భవానిరెడ్డిని ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటకు చెందిన రేవంత్ మిత్ర మండలి జిల్లా అధ్యక్షుడు గూడ విజయ్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. రైతుల సమస్యలను వివరించామని విజయ్‌రెడ్డి పేర్కొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో మాలల మహా పాదయాత్ర పోస్టర్‌ను మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాములు, జిల్లా అధ్యక్షుడు రొడ్డ రామచంద్రం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని ఖండించారు. ఏబీసీడీ వర్గీకరణతో తమలో చిచ్చు పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ తమ నాయకుడు ఖమ్మంలో పాదయాత్రను ప్రారంభించారని త్వరలో సిరిసిల్లకు పాదయాత్రతో వస్తున్నారని అన్నారు. నవంబర్‌లోనే సిరిసిల్లలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని ఈ సభకు జిల్లాలోని మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటలన్నారు. ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై పునరాలోచన చేయాలని, లేని పక్షంలో మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నాయకులు ఎడ్ల రాజ్‌కుమార్, దోసెల చంద్రం, మంగ కిరణ్, పాటి రాజ్‌కుమార్, తిక్కల సాగర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మపురి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పది మంది లబ్ధిదారులకు 2,50,000 విలువపై సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రంగు అశోక్, గునిశెట్టి కాశీనాథం, మహేందర్ పాల్గొన్నారు.

సొంతింటిపై ఆశలు

5వ పేజీ తరువాయి..

దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఎంపిక ప్రక్రియ తహసీల్దార్లకు అప్పగించడంతో రాజకీయ నేతల జోక్యం తగ్గుతుందని భావిస్తున్నారు.

డబుల్ ఇళ్లపై కనిపించని స్పష్టత...

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుత ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు కేటాయిస్తుందని ఎదురు చూస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు విధి విధానాలు ప్రకటించినా డబుల్ బెడ్‌రూం ఇళ్లపై స్పష్టత ఇవ్వలేదు. జిల్లాలోని 12 మండలాలు, సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 6886 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారు. ఇందుకోసం రూ.374.41 కోట్ల నిధులు వ్యయంగా నిర్ణయించారు. ఇందులో 5437 ఇళ్లకు మాత్రమే టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. 4248 ఇళ్ల నిర్మాణాలు చేపట్టి 3546 పూర్తి చేశారు. ఇందులో 3448 లబ్ధిదారులకు అందించారు. రూ.188.49 కోట్లు ఖర్చు చేశారు. 702 నిర్మాణ దశలోనే ఆగిపోయాయి. కొన్ని పూర్తయిన మౌలిక సదుపాయాలు లేక పంపిణీకి నోచుకోవడం లేదు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోనూ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన అనేక వివాదాల మధ్య అందించడం లేదు. పూర్తయిన ఇండ్లు కేటాయింపులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకోవడమే కాకుండా అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి.

జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల్లో సిరిసిల్ల మండలంలో 2052 లక్ష్యాన్ని పూర్తి చేశారు. ముస్తాబాద్‌లో 702 ఇళ్లకు 429, తంగళ్లపల్లి 549 ఇళ్లకు 110, ఎల్లారెడ్డిపేట 490 ఇళ్లకు 320, గంభీరావుపేట 476 ఇళ్లకు 371, వీర్నపల్లిలో 160 ఇళ్లు మంజూరవగా 50 నిర్మాణం ప్రారంభించారు. ఒక్కటి కూడా పూర్తి కాలేదు. ఇల్లంతకుంటలో 340 ఇళ్లకు 184 పూర్తి చేశారు. వేములవాడ రూరల్ మండలంలో 1080 ఇళ్లకు 80 పూర్తవగా వేములవాడ అర్బన్‌లో 800 ఇళ్లకు ఇప్పటి వరకు ఒక్కటీ పూర్తి కాలేదు. కోనరావుపేట మండలంలో 92, చందుర్తి 45, రుద్రంగి 35, బోయినపల్లిలో 65 ఇళ్లు మంజూరైనా ఇప్పటి వరకు నిర్మాణాలు ప్రారంభం కాలేదు. ముస్తాబాద్‌లో 175 ఇళ్లు, తంగళ్లపల్లి 178, ఎల్లారెడ్డిపేట 106, గంభీరావుపేట 43, వీర్నపల్లి 87, ఇల్లంతకుంట 156, వేములవాడ రూరల్ 1000, వేములవాడ అర్బన్ 656, కోనరావుపేట 92, చందుర్తి 45, రుద్రంగి 35, బోయినపల్లిలో 65 ఇండ్లు టెండర్లు మాత్రమే పూర్తి చేశారు. ప్రధానంగా వేములవా నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తిగా నిరాశ మిగిల్చింది. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే సగం కూడా పూర్తి కాలేదనే విమర్శలు ఉన్నాయి.



వేములవాడలో నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రతినిధులు

సిరిసిల్ల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): తాజా మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు వచ్చే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని అఖిల పక్ష పార్టీలు, తాజా మాజీ సర్పంచుల జేఏసీ స్పష్టం చేసింది. బుధవారం సిరిసిల్లలో లహరి ఫంక్షన్‌హాల్‌లో తాజా మాజీ సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో అఖిల పక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. పెండింగ్ బిల్లులపై వివిధ పార్టీల నాయకులు అభిప్రాయాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు అక్కనపల్లి కరుణాకర్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల పోరాటం వెనక ఏ పార్టీకానీ, ఏ వ్యక్తికానీ లేరన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు, మూసీ సుందరీకరణకు డబ్బులు ఉన్నప్పుడు సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి ఎందుకు ప్రభుత్వానికి మనస్సు రావడం లేదన్నారు. సర్పంచుల జీవితాలను చావుదెబ్బ కొడుతున్న ప్రజాపాలన భాగస్వా ములం కాదా అన్నారు. బీజేపీ నుంచి మాజీ చైర్మన్ అడెపు రవీందర్, సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు వరదవెల్లి స్వామి, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, వీర్నపల్లి మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్, జిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షుడు బుస్స వేణు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్, సర్పంచుల జేఏసీ గౌరవ అధ్యక్షుడు చాకలి రమేష్, మల్లేష్, లక్ష్మణ్, చల్ల నారాయణ, నర్సయ్య, కీర్తిరెడ్డి, వెంకటనర్సింహా రెడ్డి, గాండ్ల సుమతి, ఎల్లం, దోమకొండ ఎల్లం, శ్రీనివాసరావు, మహేందర్, సతీష్‌లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

రాయికల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. మండలంలోని ఇటిక్యాలలో కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతన్నకు కష్టం కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులదేనన్నారు. రైతులకు విధిలేని పరిస్థితుల్లో ధాన్యాన్ని దళా రులకు అమ్మే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు.

వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

జగిత్యాల అర్బన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యకు పాల్పడిన వారి మృతిపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ సీనియర్ సిటిజన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో వృద్ధుల ఆత్మహత్యలు-పిల్లల వేధింపులు-అభద్రత నివారణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఆత్మహత్య పాల్పడిన మండలం గ్రామానికి చెందిన చాట్లపల్లి గంగారాం మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు పట్టించుకోకపోవడం లేదా వృద్ధులైన తల్లిదండ్రులను హింసకు గురి చేస్తే తమను ఆశ్రయించాలని సూచించారు. బలవంతంగా ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడంలాంటి సంఘటనలు జరిగినప్పుడు తమను ఆశ్రయిస్తున్న వృద్ధులకు, వారి పిల్లలకు కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు. వారు వినని పక్షంలో ఆర్డీవో కార్యాలయాల్లో కేసు నమోదు చేస్తున్నామన్నారు.

స్పెషల్ ఆర్టీసీ బస్సులపై భారీ రాయితీ

మెట్‌పల్లి టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వివాహాది శుభకార్యాలతో పాటు దైవదర్శనాలకు వెళ్లే స్పెషల్ బస్సుల్లో 20 శాతం చార్జీలు తగ్గించి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డీఎం బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. పల్లె వెలుగు బస్సు 200 కిలోమీ టర్లకు పాత రెటు రూ. 16,700 ఉండంగా 20 శాతం తగ్గించి కోత్త రేటు ప్రకారం 12,220 రూపాయలు ఉంటుందని తెలిపారు. 100 కిలో మీటర్ లోపు పిక్ అండ్ డ్రాప్‌కు పాత రేటు ప్రకారం 12,000 కాగా ప్రస్తుతం రూ. 9,350గా ప్రకటించినట్లు తెలిపారు. కిలో మీటర్‌కు ఎక్స్‌ప్రెస్ చార్జీలు రూ. 65 నుంచి 57 రూపాయలకు, సూపర్ లగ్జరీలో రూ. 65 నుంచి 59 రూపాయలకు తగ్గిస్తూ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అవసరం ఉన్న వారు సెల్ 9959225927, 9959412713, 953300660 6 నంబర్లకు ఫోన్‌చేసి సంప్రదించాలని సూచించారు.

గ్రామాల్లో పశు వైద్య శిబిరం

మెట్‌పల్లిరూరల్, నవంబరు 6 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని వేంపేట, ముత్యం పేట గ్రామాల్లో పొలాస వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం గ్రామాల్లో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మూగజీవాల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.మండల వైద్యాధికారి మనీష పటేల్ గేదెలు, ఆవులకు గాలికుంటు టీకాలు వేశారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డితో మండల కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) సీఎం రేవంత్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు కలిసి సమస్యలు విన్నవించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో సీఎంను కలిసి అనంతగిరి గ్రామ సమీపంలోని వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రూ.కోటి 55లక్షలు మంజూరు చేసినట్లు నాయకులు తెలిపారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై సీఎం, ఎమ్మెల్యేకు ఏఎంసీ చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్య కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో మాజీ ప్యాక్స్‌చైర్మన్ ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టి ఆనందరెడ్డి తదితరులు ఉన్నారు.

చలో కామారెడ్డి విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

వేములవాడ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : చలో కామారెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల దేవరాజు కోరారు. వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చలో కామారెడ్డి పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 1, 2వ తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 3వ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల విద్యా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బన్నాజీ, జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు మారంపల్లి రాజయ్య, కార్యదర్శి కట్కూరి ముఖేశ్, వంకాయల లక్ష్మిరాజం పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన నాయకులు

ముస్తాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండల అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు కొమ్మెట రాజు, పెద్దిగారి శ్రీనివాస్ బుధవారం కలిశారు. ముస్తాబాద్‌లో అంబేడ్కర్ భవనం నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని, భవనం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు

కోనరావుపేట, నవంబర్ 6 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండలం నిమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన పలువురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా వారిని ప్రజాప్రతినిధులు, విద్యార్థులు బుధవారం సన్మానించారు. పాఠశాలలో పనిచేసిన కటకం శ్రీనివాస్, జంగిటి రాజు, సంధ్యారాణి, సుభాష్, తార చంద్ బదిలీపై వెళ్లారు.

పాఠశాలకు ఆటోమేటిక్ ఎలక్ట్రిక్ బెల్ వితరణ

ఎల్లారెడ్డిపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల తిరుపతి రెడ్డి రూ.10 వేల విలువైన ఆటోమేటిక్ ఎలక్ట్రిక్ బెల్‌ను బుధవారం వితరణ చేశారు. పాఠశాలలో విధులు నిర్వహించే అటెండర్ ఇటీవల బదిలీపై వెళ్లడంతో గంట కొట్టేందుకు ఇబ్బందిగా మారడంతో తిరుపతిరెడ్డి ముందుకు వచ్చి అందజేశారు. హెచ్ఎం కృష్ణహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలి

గంభీరావుపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. గంభీరావుపేటలో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు. రానున్న రోజుల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. మందకృష్ణ మాదిగ బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలన్నారు. ఇకనైనా మాల, మాదిగలు ఏకమై రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలన్నారు. మంద కృష్ణమాదిగ మత తత్వ పార్టీతో దోస్తీ చేస్తున్నారని, అన్నదమ్ముల వలే కలిసి ఉన్న మాల మదిగల ఐక్యతను దెబ్బతీస్తున్నారని అన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

చందుర్తి నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పొంచెట్టి రాకేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేషన్ కార్డులు లేక చాలామంది సమస్యలు ఎదుర్కొంటున్నారని, కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోయిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేక పోయిందన్నారు. సంక్షేమ పథకాలు రేషన్ కార్డుతో ముడిపడి ఉన్నాయని, రేషన్ కార్డులో పేరు నమోదుకాక నిరుపేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని అన్నారు.

ఎస్‌జీఎఫ్‌లో సత్తాచాటిన విద్యార్థులు

సిరిసిల్ల టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఎస్‌జీఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ, యోగా పోటీలకు సిరిసిల్ల జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో అభినందించారు. విద్యార్థులు టి.రిశ్వంత్(కబడ్డీ) ఐ.దీపక్(కబడ్డీ) లిఖిత(యోగా) జ్ఞాపికలు అందజేశారు. గురువారం నుంచి ఈ నెల 9వ తేదీ వరకు యాదాద్రి భువనగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

సిరిసిల్ల పట్టణం ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి దూస ప్రహర్షిత్ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పాఠశాలలో విద్యార్థి ప్రహర్షిత్‌ను కరస్పాండెంట్ రాజ్‌కుమార్ బుధవారం అభినందించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రహర్షిత్ సత్తాచటాడు.

సిరిసిల్ల టౌన్: ఎస్‌జీఎఫ్ కబడ్డీ అండర్ - 14 విభాగంలో జాతీయ స్థాయి రాష్ట్ర స్థాయి పోటీలకు సిరిసిల్ల పట్టణం సిద్దార్థ ఇంగ్లీస్ మీడియ విద్యార్థి నితిన్ ఎంపికయ్యాడు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని పాఠశాలలో విద్యార్థి నితిన్‌ను పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ మెమొంటోతో అభినందించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాలకు చెందిన చాలా మంది విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజయాలను తీసుకొస్తున్నారన్నారు. అండర్ - 14 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన నితిన్ గురువారం నుంచి ఈ నెల 9 వరకు యాదాద్రిభువనగిరి జిల్లా మాదపూర్ మండలం తుర్కపల్లిలో జరిగే పోటీలలో పాల్గొననున్నాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బిజ్జు, మార్టిన్‌లూథర్, వ్యాయామ ఉపాధ్యాయుడు మదన్ పాల్గొన్నాడు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని శారద

ఇల్లంతకుంట: మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన లింగంపల్లి నిశాంత్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు రహీంఖాన్‌పేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నిశాంత్ పాఠశాల స్థాయి అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనను న్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు..

బోయినపల్లి: బోయినపల్లి మండలం కొదురుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆకుల అక్షయ్ అండర్ 14 వాలీబాల్ బాలుర విభాగంలో కరీంనగర్ జిల్లా తరఫున రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పోటీలు నవంబరు 16 నుంచి మెదక్ జిల్లా చేగుంటలో జరగనున్నాయి. ప్రధానోపాధ్యాయిని ఉషారాణి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ, వ్యాయామ ఉపాధ్యాయుడు నర్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ కృష్ణ

సిరిసిల్ల రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ కోరారు. సిరిసిల్ల పట్టణంలోని సెస్ ప్రభుత్వ బాలికల కళాశాలలో బుధవారం మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థినులకు మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థినులు తమ కుటుంబంతో పాటు పరిసరాలను గమనించాలని, ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు, సరఫరా చేస్తున్నట్లు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వనజకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మడుపు నవీన్‌రెడ్డి, అధ్యాపకులు మురళి, సీతారామ్, శ్రీనివాస్, అఫ్రోజ్ సుల్తానా, సునీత, గంగారాజు, అనిత, కానిస్టేబుల్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 6: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో అన్ని గ్రామపంచాయతీల నుంచి తరలివచ్చిన జీపీ కార్మికులతో ఒక్క రోజు నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో 51ని సవరించాలని అన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీలవారీగా వేతనాలను అమలు చేయాలని అన్నారు. 11వ పీఆర్సీని ప్రకటించిన విధంగా జీవో 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వమే ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలని, కారోబార్, బిల్‌కలెక్టర్‌కు స్పెషల్ స్టేటస్‌లను కల్పించాలని అన్నారు. బకాయి వేతనాల చెల్లింపుల్లో జాప్యంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.



కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

ఈ దీక్షలో వారు మాట్లా డుతూ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీపర్పస్ కార్మికుల వేతనాలు ప్రతినెలా చెల్లిం చకుండా కార్మికులను పస్తులుంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు లేక గ్రామా ల్లో అప్పులు పుట్టక అ కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, అధికారులు పనులు చేయాలంటూ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో 34 రోజుల సమ్మె కాలంలో ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మల్టీపర్పస్ కార్మికుల వేతనాలు రూ.26 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయడంతోపాటు పదిలక్షల ఇన్సురెన్స్ సౌకర్యం కల్పిస్తామని, పదిలక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యానికి సంబంధించిన హెల్త్‌కార్డులను అందిస్తామని, రక్షణ పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడు స్తున్నా ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించిన పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ ఉద్యోగులకు నేరుగా వేతనాలు ఇచ్చే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. 2వ పీఆర్సీ పరిధిలోకి గ్రామపం చాయతీ సిబ్బందిని తీసుకురావాలన్నారు. కారోబర్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పర్మినెంట్ చేయాలని అన్నారు. జీవో 51ని సవరించాలన్నారు. గ్రామాల్లో వాటర్ అసిస్టెంట్‌లుగా నియమిస్తున్న సిబ్బందిని సీనియార్టీ ప్రకారం తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లా యిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాల్యాల నర్సయ్య, మండల అధ్యక్షుడు వర్కోలు మల్లయ్య, అక్కుల అంజయ్య, సందెల మహేష్, న్యాత నర్సయ్య, రవీందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.